# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 11 ఆగస్టు, 2025 | పేజీలు :06


## పల్లె దవాఖానతో ప్రజలకు మెరుగైన వైద్యం




## పల్లె చెంతకు..
# పట్నం వైద్యం..
### కుంటాలలో మెగా వైద్య శిబిరం..



**ప్రజాపక్షం/కుంటాల :** పల్లెల్లో నివసించే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో దశలవారీగా ప్రత్యేక వైద్య శిబిరాల ను ఏర్పాటు చేస్తుకార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందని కిమ్స్,షన్ షైన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ విమల కర్ రెడ్డి అన్నారు.ఆదివారం కుంటాల మండల కేంద్రంలో ఉచిత వైద్య మెగా శిబిరం ఏర్పాటు చేశారు.350 మంది పై చిలుకు రోగులను పరీక్షించి వివిధ రకాల టెస్ట్ లు ఉచితంగా చేశారు.అవసరమైన వైద్య సూచనలు చేశారు.అధునాతన పరికరాలతో టెస్ట్‌లు చేశారు.అవసరమైన కేసులను హైదరాబాద్ కు రిపర్ చేశారు.ఇటి వైద్య శిబిరానికి కుంటాల మండలంలోని నలుమూలల నుండి రోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మెన్ జుట్టు అశోక్,డీ.సి.సి.బీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్,నాయకులు సాయినాథ్ రెడ్డి,దేవి దాస్,మహేందర్,అశోక్ రెడ్డి,వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ఉన్న ఆవుల పట్ల యజమానులు
# బాధ్యత వహించాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలో రాత్రి పగలు అని తేడా లేకుండా ఆవులు రోడ్లపై సంచరిస్తూ వాహనల రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్న టువంటి ఆవులను పశువైద్య అధికారులు మరియు పోలీస్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో హాండ్స్ టు సర్వ్ అనిమల్స్ రిస్క్ టీం గోదావరిఖని వారి చేత గోశాలలకు తరలించడం జరిగిందని, గోవుల కోసం వచ్చిన వారికి జరిమానాలు విధిస్తామని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శనివారం రోజు సాయంత్రం మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆవులను గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ దయచేసి ఆవుల యొక్క యజమానులు ఇప్పటికైనా రోడ్ల వెంట ఉన్నటువంటి ఆవులను ఇండల్లోకి తరలించి జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ అనిమల్స్ రిస్క్ సిబ్బంది అరవింద్, శ్రీధర్, అవినాష్, శ్రవణ్, రాజేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివ మల్లిఖార్జున స్వామి
# ప్రతిష్ఠ వేడుకలు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామ శివారులో ఆదివారం శివ మల్లిఖార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రేచపల్లి శివారులోని లచ్చ నాయక్ తండాకు చెందిన గుగులోవత్ మల్లేష్ గొర్రెల కాపరిగా పని చేస్తున్నాడు. లచ్చానాయక్ తండా శివారులో కొత్తకుంట సమీపంలోని తనకు సంబంధించిన వ్యవసాయ భూమిలోని గుట్టలో తవ్వగా శివ మల్లిఖార్జున స్వామి విగ్రహం బయటపడడంతో మల్లేష్ ఆ విగ్రహాన్ని తన వ్యవసాయ భూమిలోని గుట్టవద్దనే ఆలయం ఏర్పాటు చేసి ఆదివారం ఒగ్గు కళాకారులు, శివ సత్తుల పూనకాలతో విగ్రహ ప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయంలో మల్లేష్ పూజారిగా వ్యవహరిస్తుండగా ఒగ్గు కళాకారులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో రేచపల్లి, లచ్చానాయక్ తండా గ్రామాలకు చెందిన భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం జోడుగుర్రాలుగా పరుగులు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేశాయిపేట గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు పెరుమాండ్ల శేఖర్ ఆద్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మావురపు



రాములు, కడారి శంకర్, ఎన్నం మనోహర్, అనుమల్ల సత్యం, కళ్యాణపు శ్రీనివాస్, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీతలున్నారు.

## పుంజాల శివశంకర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం జమ్మికుంట ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్, పట్టణ మండల అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్, తోట లక్ష్మన్, నాయకులు ఆకుల రాజేందర్, సాయిని రవి, వీణవంక, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పురంశెట్టి చేరాలు, రమేష్, నాయకులు పొనగంటి రవికుమార్, పిజెఆర్, పొనగంటి రవీందర్, పొనగంటి కొమురయ్య, ఊడుగుల మహేందర్, నీరటి సతీష్, ఆకుల పోచయ్య, ఏబూసి ఓదెలు, జెమిని సురేష్, కడెం సతీష్, శెట్టి ఉదయ భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లన్న దేవుని బోనాల జాతర

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ఓడేడు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ సిరికొండ వేణుగోపాల్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ కులస్తుల ఆధ్వర్యంలో బోనాలు అంగరంగ వైభవంగా బోనాల జాతర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం వేళలో గ్రామంలోని వీధివీధిన ఉత్సవ దేవుళ్ళ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చిరిగొండ వేణుగోపాల్ రావు, వైస్ చైర్మన్ మొగిలి శ్రీనివాస్ యాదవ్, సభ్యులు కట్టెకొల మల్లయ్య, తీగల రాజేశ్వర్ రావు, ఇరిగేసి రవీందర్ రావు, మ్యారడగొండ సమ్మయ్య, బీరవెల్లి మురళి, మీనుగు మల్లయ్య, శ్రీనివాస్ రావు తోపాటు అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు రాక ప్రజల ఇబ్బందులు

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ టి మండలంలోని ఎస్‌టి కాలనీ ప్రజలు గత పది రోజులుగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరా ఆగిపోవడం వల్ల కాలనీ నివాసితులు దూరాలు నడిచి బావులు, బోర్ల దగ్గర నుంచి నీటిని తేవాల్సి వస్తోంది. మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో సమస్య తలెత్తిందని గ్రామస్తులు చెబుతున్నప్పటికి ఇప్పటి వరకు సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించకపోవడంతో ఆగ్రమం వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు తక్షణం నీటి సరఫరాను పునరుద్ధరించాలని లేకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## 20న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో దుబ్బ మల్లన్న ఆలయ ఆవరణలో ఈ నెల 20న హుజురాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్ పిలుపునిచ్చారు. ఆదివారం జమ్మికుంట మండల కేంద్రంలో మున్నూరు కాపు కుల బాంధవుల సంఘం సమావేశం సంఘం పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. రాజకీయాల కతీతంగా నిర్వహిస్తున్న ఈ ఆత్మీయ సమ్మేళనంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కులబాంధవులు కుటుంబ సమేతంగా వనభోజనాలకు విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు. సంఘ నాయకులు తోట లక్ష్మణ్, వీణవంక, ఇల్లందకుంట మండల అధ్యక్షులు చేరాలు, రమేష్, ఆకుల రాజేందర్, సాయిని రవి, పొనగంటి సారంగం, పొనగంటి మల్లయ్య, ఆకుల రాజయ్య, కడెం జనార్ధన్, కొలకాని రాజు, కాసర్ల రాములు, పొనగంటి రవికుమార్, పొనగంటి రవీందర్, కడెం సతీష్, శెట్టి ఉదయ్ భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ శ్రీనివాస్ గౌడ్‌కు గౌరవ డాక్టరేట్



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నందుకు గాను కరీంనగర్‌లోని వేదం ఉన్నత పాఠశాల కరెస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ వరించింది. యుఎస్ఏ టెక్సాస్‌లోని ప్రముఖ డేస్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ, జిఎస్‌హెచ్‌టిపి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి యేటా సామాజిక రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులకు హానరరీ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేస్తుండగా ఈ యేడాది విద్యారంగంలో సేవలందిస్తున్న బొమ్మ శ్రీనివాస్ గౌడ్‌ను గుర్తించి ప్రతిష్టాత్మక డాక్టరేట్ పురస్కారాన్ని ప్రధానం చేశారు. గత 16 సంవత్సరాలుగా వేదం ఉన్నత పాఠశాల ప్రారంభం నుంచి ఎంతో విలువలతో కూడిన విద్యను అతి తక్కువ ఫీజులతో విధ్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చి పోటీ యుగంలో రాజీపడకుండా విద్యను అందిస్తున్నారు. డా.బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యారంగంలో ఇంకా ఎక్కువ మందికి శాస్త్రీయ మార్గదర్శనం అందించే ప్రేరణగా ఈ గుర్తింపు నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి సినీరంగ ప్రముఖులు జబర్దస్త్ అప్పారావు, ఘర్షణ శ్రీనివాస్, సీనియర్ నటి జానకి సంధ్య, సామాజిక సేవకులు ప్రిత్వీరాజ్, గెస్ట్ ఆఫ్ హానర్‌గా హాజరయ్యారు.

## బడుగు బలహీన వర్గాల దిక్సూచి జస్టిస్ పుంజాల శివశంకర్



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బడుగు బలహీన వర్గాల దిక్సూచి దివంగత కేంద్ర మాజీ మంత్రి జస్టిస్ పుంజాల శివ శంకర్ అని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ అన్నారు. ఆదివారం జిల్లా మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో బొమ్మకల్‌లోని జిల్లా మున్నూరు కాపు విధ్యార్థి వసతి గృహంలో దివంగత కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ 96వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ దివంగత జస్టిస్ పుంజాల శివశంకర్ దేశానికి విశేష సేవలు చేసిన మహనీయుడని కొనియాడారు. పట్టుదల, అవిరళ కృషి, కార్యదీక్ష వల్లే మొదట ఆంద్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో , తదుపరి జాతీయస్థాయిలో బిసిలకు విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయన్నారు. పేద కుటుంబంలో జన్మించి ఢిల్లీ, పెషావర్, అమృత్‌సర్ తదితర చోట్ల తిరిగి అష్టకష్టాలు పడుతూనే విద్యపై మమకారంతో డిగ్రీ పట్టా అందుకున్న చైతన్యమూర్తి అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, అణచివేతలు రూపుమాపాలంటే ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న మాదిరిగానే బిసిలకు రిజర్వేషన్లు అవసరమని భావించి అందుకు అహర్నిశలు పాటుపడిన ధీశాలని శివశంకర్ అని తెలిపారు. పాలకుల నుంచి సానుకూల స్పందన కరువైనా ఏ మాత్రం నిరాశకు లోనుకాకుండా మరింత పట్టుదల, అకుంఠిత దీక్ష దక్షతలతో రిజర్వేషన్లు సాధించి పెట్టిన శివశంకర్ అభినవ అంబేద్కర్ అని తెలిపారు. ఆయన స్ఫూర్తితో బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో , విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ట్యాంక్‌బండ్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో నిలువెత్తు కాంస్య విగ్రహాలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్, కార్యదర్శి పుదరి తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి, శ్రీనివాస్, విధ్యార్థి వసతి గృహ ఇంచార్జి ముప్పిడి బాలు, కళ్యాడపు ఆగయ్య, కొత్త అనిల్, ఎడ్ల మధు, కర్ర సూరి, మ్యాడం శివకాంత్, తదితరులున్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం కురిక్యాలలోని ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దోమకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుంటుకు మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల శ్రీనివాస్, క్యాషియర్‌గా పుల్ల కనుకయ్య, సహాయ కార్యదర్శిగా జక్కుల కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటో సోదరులకు ఏ ఆపద వచ్చినా తాము అండగా ఉంటామని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుడు గడ్డం మోహన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి

**ప్రజాపక్షం/చొప్పదండి:** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం మోహన్‌రెడ్డి (70) ఇటీవల అనారోగ్యానికి గురై ఆదివారం మృతి చెందారు. వారి భౌతికకాయానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం చుక్క రెడ్డి, మల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బిసిలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** బిసిలకు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని పలువురు వక్తలు కోరారు. చొప్పదండిలోని గీర్వాణి బిఇడి కళాశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బిసిలందరూ ఐకమత్యంతో రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకెళ్లాలన్నారు. ఓబిసిల ఐక్యత కోసమే సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఓబిసి పోరుబాట అనే పుస్తకాన్ని రాశారన్నారు. ఓబిసిలు అన్ని రంగాల్లో రాణించాలని, అందుకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని సూచించారు. అనంతరం ఓబిసిల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు చిలుక రవీందర్, వాసాల రమేష్, తౌటు మురళి, మాజీ జడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపిటిసి ఎలిగేటి తిరుపతి, నాయకులు మునిగాల సుధాకర్, ఎన్నం మనోహర్, నాగభూషణం, రాజేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మాణం చేసి 42 శాతం బిసి రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపినప్పటికీ బిసిలను మోసం చేస్తూ పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుమున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపదికన కాదని, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక, సమాన అవకాశాల కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని విమర్శించారు. విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని, అందుకే బిజెపి బిసి రిజర్వేషన్లను పక్కన పెట్టాలని భావిస్తుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రాతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు. చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని, ఆ దిశగా బిసి రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బిజెపి విభజన, విద్వేష రాజకీయాలను సమాజం అంగీకరించదన్నారు. తెలంగాణలో 8 మంది ఎంపిలు ఉండి రాష్ట్రానికి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు కోనేటి నాగమణి, నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, పుల్లెల మల్లయ్య, సాగర్, కండె రాజు, సాయికుమార్, శ్రీనివాస్, సందేశ్, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన నిశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గోవిందపల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు లింగంపల్లి యాదగిరి శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు విశాంత్ రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలిసి తక్షణ సాయం కింద ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,చిర్ర దిలీప్ ,లగపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ భవనం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** పదవీ విరమణ పొందిన ఎక్స్ సర్వీస్‌మెన్‌లతో జిల్లా అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఐదు సంవత్సరాలు గడుస్తున్న అసోసియేషన్ భవనం ఏర్పాటు చేయకపోవడం శోచనీమని వెంటనే ఎక్స్ సర్వీసన్‌మెన్ అసోసియేషన్ భవనం ఏర్పాటు చేయాలని జిల్లా రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం విలేజ్ నెం. 2కు చెందిన సుశాంత్ బర్మన్ ఇంజనీర్ రెజిమెంట్‌లో విజయవంతంగా 22 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీ విరణమ పొందిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుశాంత్ బర్మన్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ రిటైర్డ్ అయిన సుశాంత్ బర్మన్ తమ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ భవనం ఏర్పాటు కోసం ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, ప్రభుత్వాలు మారిన అసోషియేషన్ భవనం మాత్రం ఏర్పాటు చేయడం లేదని అన్నారు. ఆగస్టు 15, జనవరి 26న త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేసుకుందామన్న ఆఫీస్ లేకపోవడంతో కనీస గౌరవ వందనం చేసుకునే పరిస్థితి లేదని అన్నారు. రానున్న రోజుల్లో తమకు ఏ ప్రభుత్వమైతే అండగా నిలబడుతుందో ఆ ప్రభుత్వానికి అసోసియేషన్ అన్ని విధాలుగా ముందు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పోలీస్ యంత్రాంగం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారికి మా అసోసియేషన్ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కొంత మంది ఆర్మీ స్టికర్ వేసుకుని నెంబర్ ప్లేట్ లేకుండా ద్విచక్ర వాహనాలు హద్దు అదుపు లేకుండా నడుపుతున్నారని, దీంతో ఆర్మీ అసోసియేషన్ వ్యవస్థ పేరును తప్పుదోవ పట్టించే విధంగా చేసే వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు పియూష్ మండల్, పాపయ్య, విజయ్‌కుమార్, నరేందర్ యాదవ్, శివపాద, ముఖేష్ సింగ్, రాబిన్ హల్దర్, నీరజ్,మధుసూదన్, పి.దాస్, సుశాంత్ బర్మాన్, బిట్యూట్ విస్వాస్, నిర్మల్ బిస్వాస్, ప్రధాన కార్యదర్శి సునిల్ మండల్, కార్యనిర్వాహక కార్యదర్శి వినాయక్ చందే, ట్రెజరర్, విశ్వజిత్, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల కోసం బిఆర్‌ఎస్ చిత్తశుద్ధితో ఉంది

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున మీడియా సమావేశంలో జగిత్యాల జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీసీలను నమ్మించి మోసం చేశారు. 42% రిజర్వేషన్ రాష్ట్ర పరిధిలో లేదు, కేంద్ర పరిధిలోని అంశం, 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే అమలు. బిసిల ఓట్లు కొల్లాగొట్టడం కోసం శాసనసభ తీర్మానం, గవర్నర్ దగ్గరకు పంపడం. సీఎం, మంత్రులు అందరు ఢిల్లీలో ధర్నా చేస్తూ మేము ప్రయత్నం చేసినం రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత బిసి రిజర్వేషన్ సాధిస్తాం అని చెప్పడం విడ్డురంగా ఉంది. బిసిల కోసం బి.ఆర్.ఎస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని కొప్పుల ఈశ్వర్ అన్నారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు ఐన అబద్దపు హామీలతో గద్దెనెక్కి బిసి రిజర్వేషన్ 42% సాధిస్తామని ఢిల్లీలో ధర్నా చేపట్టి ఇందిరా గాంధీ కుటుంబాన్ని పొగడటం మోడీ తిడుతూ మిమ్మల్ని ఒక మాట తిడుతా ఏమి అనుకోవద్దు అన్నట్టు ఈ సీఎం వ్యవహారం ఉందని ఎదో ఒక వ్యవహారంతో పబ్బం గడపడం బీసీలను మోసం చేస్తూ కేసీఆర్ తిట్టడం బంద్ చెయ్ తిట్టడం వల్ల జీరో అయిపోతున్నావ్ బి.ఆర్.యస్ బి.సి రిజర్వేషన్ సభ ఈ నెల 14 న కరీంనగర్ లో జరగనుందని కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణ రావు, జవ్వాజి ఆది రెడ్డి, హరీష్ కల్లూరి, అల్లాల రాజేశ్వర్ రావు, చందా, సాయి, పాల్గొన్నారు.

## గోదారిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రైతంగానికి సాగునీరు ఈ ప్రాంతానికి త్రాగునీరు అందించాలన్న మహ సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరి నదిని నిండుకుండలగా మార్చి రైతుల కన్నీళ్లు తుడిచారని, 20 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతంగానికి సాగునీరు అందించక రైతుల కంట కన్నీరు పెట్టిస్తూ రెవంత్ సర్కార్ అరిగొస పెడుతుందని, గొదావరి నదిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణ శివారు గోదావరి నది ఇసుక లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇసుకలో బీఆర్ఎస్ నాయకులు క్రికెట్, ఖోఖో, కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో కేసీఆర్ సీఎం గా కొనసాగిన సమయంలో గోదావరి నిండుకుండగా ఉండేదని కాంగ్రెస్ సర్కారు గద్దెనెక్కిన తర్వాత నిండుకుండలా ఉన్న గోదావరి ఎడారిలా మారిందన్నారు. తాము ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నిండుకుండలాగా ఉన్న గొదారినదిలో పడవల పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. గలగలా పారే గోదావరి నది కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. రైతులకు ప్రజలకు సాగు, తాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికలు సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను, రైతులను



నమ్మించి ఎన్నికల్లో గెలిచాక ప్రజలను నట్టేటా ముంచరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రెండు ఫిల్లర్లు కుంగితే మరమత్తులు చెయకుండా రెవంత్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై కేసీఆర్ గారిపై అక్కసుతో రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నరన్నారు. పంటలు ఎండిపోకుండా ఇప్పటికైనా రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కన్నెపల్లే పంప్ హౌజ్ ను నుండి నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ , గాదం విజయ బాదె అంజలి టిబిజికెఎస్ నాయకులు పర్లపల్లి రవి, నూనె కోమురయ్య, వడ్డెపల్లి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అచ్చే వేణు, తోకల రమేష్, చెలకలపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, కాల్వ శ్రీనివాస్, పీచర శ్రీనివాస్, జక్కుల తిరుపతి, అల్లం అయులయ్య,కేశవ గౌడ్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, సట్టు శ్రీనివాస్, కలవేని రవీందర్, భాను చందర్, బండారి ప్రవీన్, గుర్రం పద్మ సూజాత లక్ష్మి బుర్ర వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, కిరన్ జీ, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో మండల గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా పోలుకల రాజ గణేష్ చారి ,కార్యదర్శిగా దేవర కొండ కరుణాకర్,కోశాధికారి ఎదులాపురం భాస్కరా చారి,ఉపాధ్యక్షులు ఎదులాపురం లక్ష్మణాచారి ,సజ్జనపు అశోక్ ,మునిగంటి ఉమాశంకర్ ,గౌరవ అధ్యక్షులు తాడూరి సత్యనారాయణ,శ్రీ కోటి భూమయ్య, కార్యవర్గ సభ్యులుగా, మారుపాక రాజన్న ,గోపి ,రాజేందర్ ,మల్లేశం, నిరంజనా చారి లను సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఐక్యతకు వారి అభివృద్ధికి ,అన్నివేళలా కృషి చేస్తానని సంఘ సభ్యులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పని చేస్తామని అన్నారు. తనను ఎన్నుకొని తనపై ఉంచిన బాధ్యతకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన కమిటీ ఎన్నికలలో పెద్దయ్య ,గుగ్గిల రాజమౌళి ,బోనాల రత్నయ్య, కాస గంగాధర్ , బలభక్తుల కిషన్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ప్రభుత్వం అందిస్తున్న రైతు భీమా కోసం జూన్ 5వ తేదీ, 2025 నాటికి పట్టాపాస్ పుస్తకం పొందిన రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో రైతు భీమా నమోదు చేసుకున్న రైతులకు ఏమైనా వివరాలను మార్చాలనుకుంటే సరైన దరఖాస్తులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు. నూతనంగా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భీమా కోసం ఆగస్టు 13లోపు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డుతో సంబంధిత వ్యవసాయ అధికారికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ (పిడి ) గ్రామానికి చెందిన పబ్బ అన్వేష్ , బోయ పోతుల నరసయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందారు .విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు .ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపల్లి హన్మాండ్లు,మాజీ సర్పంచ్ లు ఎరవేణి రమేష్ ,నేరెళ్ల గంగారెడ్డి ,కచ్చు కొమురయ్య ,బోయ పోతుల గంగాధర్ ,కోమల్ల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వదినపై దాడి చేసిన మరిదిపై కేసు నమోదు

**ప్రజా పక్షం/మల్యాల :** వదినను వేధించిన మరిది పై కేసు నమోదైన ఘటన మల్యాల మండలం కొండగట్టు లో చోటు చేసుకుంది.ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు కి చెందిన జుంగోని వర్షిని తన భర్తతో కలిసి జీవిస్తుంది.తన మరిది అయిన జుంగోని వెంకటేష్( 25 )తరచూ గొడవ పడుతూ, ఇబ్బందులకు గురి చేస్తుండేవాడని,ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం వెంకటేష్ తన వదిన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి బూతులు తిట్టి దాడి చేశాడని వర్షిణి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శోభాయమానంగా ట్యాంక్ బండ్ అందాలు



**ప్రజాపక్షం/సిర్పూర్(టి):** సిర్పూర్ టి మండలంలోని మినీ ట్యాంక్‌బండ్ అందాలు స్థానికులను, సందర్శకులను మంత్రముగ్దులను చేస్తున్నాయి. బండ్ మధ్యలో ప్రతిషిచిన గౌతమ బుద్ధుని విగ్రహం నిండుగా చేరిన నీటి మధ్య తేలియాడుతున్నట్లు కనిపిస్తూ కళ్లకు ఆహ్లాదం కలిగిస్తోంది. సాయంత్రం వేళల్లో ఇక్కడికి వచ్చే ప్రజలు, కుటుంబాలతో కలిసి ఈ సుందర దృశ్యాలను ఆస్వాదిస్తున్నారు. అయితే, మినీ ట్యాంక్ బండ్‌లో కొన్ని అభివృదిధ పనులు ఇంకా పూర్తి కాలేదని ప్రజలు చెబుతున్నారు. పక్కా రహదారులు, లైటింగ్, పార్క్ సదుపాయాలు ఏర్పాటు చేస్తే ఇది మరింత ఆకర్షినీయమైన పర్యాటక కేంద్రంగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి మినీ ట్యాంక్ బండ్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

### జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖాధికారి ముడారపు పరమేశ్వర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో ఆగస్టు 11 సోమవారం రోజున నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 19 సంవత్సరాల లోపు వయసు గల ప్రతి విద్యార్థికి అల్బెండజోల్ మాత్రలు వేయాలని నిర్మల్ జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖాధికారి ముడారపు పరమేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని యాజమాన్య,పాఠశాలలు,కే.జీ.బీ.వి లు,సంక్షేమ పఠశాలలు,ఆదర్శ పాఠశాల,ఎయిడెడ్ పాఠశాల,గురుకుల పాఠశాల,కళాశాల,ప్రైవేట్ పాఠశాలలు,ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు,సంక్షేమ కళాశాలలు,పాలిటెక్నిక్ కళాశాల మొదలగు అన్ని విద్యాసంస్థల భాగస్వామ్యం అయి తమ విద్యార్థులకు 100 శాతం అల్బెన్డజోల్ మాత్రలు వేయించాలని పేర్కొన్నారు.ప్రతి పాఠశాల లో ఒక ఉపాధ్యాయుని కార్యక్రమ పర్యవేక్షణకు నోడల్ అధికారిగా నియమించాలని,ప్రతి తరగతి ఉపాధ్యాయులు,ఆ తరగతికి సంబంధించిన విద్యార్థులు అందరూ మాత్రలు వేసుకునేలా బాధ్యత వహించాలని కోరారు.పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ మాత్రలు వేస్తున్నామనే సమాచారాన్ని ముందస్తుగా తెలియజేయాలని అగస్ట్ 11న విద్యార్థుల హాజరు శాతం 100 ఉండునట్లు చేసూకోవాలని,అందుకు తగిన విధంగా సమాచారాన్ని విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు.

ఏ విద్యార్థి అయినా 11వ తేదీన అందుబాటులో లేకపోతే లేదా అనారోగ్యంగా ఉంటే వారికి మాపప్ రోజు అయిన ఆగస్టు 18న తిరిగి మాత్రలు తప్పకుండా వేయాలని సూచించారు.విద్యార్థులకు ఖాళీ కడుపున టాబ్లెట్ను వేయకూడదని,అలాగే విద్యార్థులు మధ్యాహ్నము భోజనం చేసిన పిదప పది నిమిషాల సమయం తర్వాత టాబ్లెట్లు వేయాలని సూచించారు.మాత్రలు విద్యార్థులకు ఇచ్చి ఇంటికి పంపించవద్దని,విద్యార్థులు పాఠశాలలోనే మాత్రలు వేసుకునేలా చూడాలని,పార వేయకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.విద్యార్థులలో నూలి పురుగుల నిర్మూలనకై ఈ మాత్రలు ప్రతి సం.ఫిబ్రవరి,అగస్టులో వేయడం జరుగుతుదని,వివరించారు.ఈ టాబ్లెట్లు వేసుకున్నప్పుడు ఎటువంటి సమస్యలు రావని,ఒక వేళ ఏవైనా సమస్యలు,వాంతులు కలిగితే దగ్గరలోని ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని సూచించారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల విద్యాధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్‌లు,ప్రత్యేక అధికారులు జాగ్రత్తలు తీసుకోనొ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా, పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ల ఎన్నిక

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా, పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ నూతన కార్యవర్గం ఎన్నికలను ఆదివారం మంచిర్యాలలో నిర్వహించి నూతన కమిటిలను ఎన్నుకున్నారు. స్థానిక హైలైఫ్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో కె.రాజేందర్, ఎం. వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. 250 మంది కెమిస్టుల సమక్షంలో మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా మోటూరి చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శిగా తొగరు సుధాకర్, కోశాధికారిగా గుడెల్లి రాజేంద్రప్రసాద్‌లను ఎన్నుకున్నారు. అనంతరం మంచిర్యాల పట్టణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ నూతన అధ్యక్షునిగా తొగరు సుధాకర్, ప్రధానకార్యదర్శిగా మోటూరి అశోక్, కోశాధికారిగా టి.చంద్రశేఖర్, గౌరవాధ్యక్షునిగా చొక్కారపు శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మండలంలో తాండూర్ గ్రామానికి చెందిన గణపతి రాజయ్య (60) అనే సింగరేణి మాజీ ఉద్యోగి ప్రమాదవశాత్తు ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే.. తాండూర్ గ్రామంలోని కొత్త గుడిసెలు కాలనీలో నివాసం ఉంటున్న రాజయ్య రోజు మాదిరిగానే ఆదివారం తెల్లవారుజామున వ్యామంకు వెళ్తుండగా ఆ సమయంలోనే కొత్తగుడిసెలు కే చెందిన దెబ్బటి శ్రావణ్ అనే యువకుడు స్కూటి వాహనంపై ఐబీలో పాలు పోయడానికి బయలుదేరగా ఆ సమయంలో రాజయ్య రహదారి వెంబడి నడుచుకుంటూ కొత్తపల్లి వైపుకు మరులుతుండగా వెనక నుండి రాజయ్యను శ్రావణ్ స్కూటర్ ఒక్కసారిగా బలంగా ఢీకొట్టడంతో రాజయ్య, శ్రావణ్‌లు రోడ్డుపై పడిపోగా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారిద్దరిని వాహనంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజయ్య తలకు కాళ్లకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్న ఆయనను కుటింభీకులు ఆసుపత్రికి తీసుకు వెళ్లే లోపు మృతి చెందడం జరిగింది. తీవ్ర గాయాలతో ఉన్న శ్రావణ్ అనే యువకున్ని చికిత్స కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తాండూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు రాజయ్యకు భార్య లక్ష్మి, ఇద్దరు కు మారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రం కార్యక్రమం



**పజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రం కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు చిలువేరు సత్యనారాయణ నివాసం నుండి శివపురాణ గ్రంధాన్ని భాజా భజంత్రీలతో కన్యకా పరమేశ్వరి ఆలయానికి తీసుకువచ్చి ఉదయం 8.30 గంటలకు కొడిక్యాల నారాయణ కుటుంబ సభ్యులచే నిర్మించబడిన లిఫ్టుకు ప్రారంభోత్సవం తదనంతరం చిలువేరు సత్యనారాయణ కుటుంబ సభ్యులచే బోరింగ్ వేయించిన సందర్భంగా బోరింగ్ పూజ, గణపతి పూజా, కలశస్థాపన, శివ మహాపురాణ ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న శివపార్వతుల అనుగ్రహం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుతూ మిమ్మల్ని సాధారంగా ఆహ్వానిస్తూ కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో చిలువేరు విమలబాయి సత్యనారాయణ, చిలువేరు శకుంతల గంగాధర్, కొలిప్యాక నారాయణ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, వాసవి భజన మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ మహాపురాణ సప్తాహ జ్ఞాన యజ్ఞము

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో చిలువేరు విమల బాయి సత్యనారాయణ శకుంతల గంగాధర్ సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం నుండి 17వ తేదీ వరకు శ్రీ శివ మహాపురాణ సప్తాహ జ్ఞాన యజ్ఞము పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారి కాసం శ్రీనివాస్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలపై టిపిఆర్‌యు గళం

### కీలక తీర్మాణాలతో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** టీచర్స్ ప్రొగ్రెసివ్ ఫెడరేషన్ (టీపీఆర్టీయూ) నిర్మల్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం పెన్షనర్స్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు చక్రాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కూలంకషంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి రాష్ట్ర శాఖకు పంపించారు.ఉపాధ్యాయులకు వెంటనే ఆమోదయోగ్యమైన పీఆర్సీని ప్రకటించాలని,పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని టీపీఆర్టీయూ డిమాండ్ చేసింది.అలాగే,గెజిటెడ్ హెడ్ మాస్టర్,స్కూల్ అసిస్టెంట్,పీఎస్ హెచ్‌ఎం పదోన్నతుల్లో 1:1 నిష్పత్తికి బదులుగా 1:3 నిష్పత్తిని అమలు చేయాలని,తద్వారా ఖాళీలు లేకుండా చూడాలని కోరారు.పీఎస్ హెచ్‌ఎం పదోన్నతుల్లో బీఈడీ అర్హత ఉన్న వారికి కూడా అవకాశం కల్పించాలని,పండితులకు సంబంధించిన 1/2005 చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానించారు.పదోన్నతిని గతంలో రెండు సార్లు నిరాకరించిన వారి పేర్లను జాబితా నుండి తప్పనిసరిగా తొలగించాలని కూడా పేర్కొన్నారు.ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్,టీఎస్జీఎల్ఐ,సరెండర్ లీవ్,మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.సాంకేతిక సమస్యల కారణంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఎఫ్‌ఆర్‌ఎస్(Face Recognition System) నురద్దు చేయాలని,ఎంఈఓ, జూనియర్ లెక్చరర్,డీఐఈటీ లెక్చరర్ పోస్టులను ప్రమోషన్ల ద్వారానే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. చివరగా,317 జీవో బాధితులుగా దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకును వెంటనే వారి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పవార్ శంకర్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మసియుద్దీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.తమ డిమాండ్లను తక్షణమే నెరవేర్చకపోతే,భవిష్యత్తులో ఉద్యమాలను మరింత దధృతం చేస్తామని టీపీఆర్టీయూ నాయకులు హెచ్చరించారు.

## పిఎసిఎస్‌లో అక్రమాలకు పాల్పడిన అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సత్తనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లగించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో పాటు కేసులు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి ఖానాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు.ఈ సొసైటీలో రూ.2 కోట్ల రూపాయల మేర అక్రమాలు జరిగాయని గతంలో పనిచేసిన సీఈఓ లపై రైతు సంఘం డైరెక్టర్లు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయాగా,విచరణ చేపట్టిన త్రీమెన్ కమిటీ అక్రమాలకు పాల్పడిన అవినీతిపరులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకనీ ప్రశ్నించారు.?ఆడిట్ నిర్వహించిన అనంతరం రైతుల సొమ్మును రికవరీ చేయాలంటూ ఆడిటర్లు నివేధించినప్పటికి అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి కారణాలేంటో ప్రజలకు చెప్పాలన్నారు.అవినీతికి పాల్పడిన సీఈఓ లు,చైర్మన్‌ల పై చర్యలు తీసుకుని ఇలాంటి అవినీతి పునరావృతం కాకుండా భాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకలు దుర్గం లింగన్న తదితరులున్నారు.

## కెజివిబిలో స్వీపర్, స్కావెంజర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిల్వార్పూర్ మండలం కంద్రంలో కెజివిబిలో స్వీపర్, స్కావేంజర్ కార్యాలబర్తికి దరఖాస్తు చేసుకోవాలిని ఎంఈఓ శంకర్ ప్రకటనలో తెలిపారు. స్వీపర్,స్కావేంజర్ పోస్టుల కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులైన ఎస్టి అభ్యర్థులు 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్థానిక ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వచ్చిన దరఖాస్తుల నుండి మండల స్థాయి కమిటీ ఎంఈఓ ఎంపీడీవో తాసిల్దార్ మెరిట్ ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** మండలానికి చెందిన రైతులు జూన్ 5వ తేదీ వరకు కొత్త పట్టదా పాస్ బుక్ పొందినవారు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.14 అగస్టు 1966 నుండి 14 అగస్టు 2007 మధ్యలో జన్మించిన ఆధార్ కార్డులో 18 నుండి 59 సంవత్సరాల వయసు ఉన్న రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని తెలిపారు.

ఈ యొక్క దరఖాస్తుకు ఈ నెల 13వ తేదీ వరకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# నిర్మల్ ఏజెంట్లను స్ఫూర్తిగా తీసుకోవాలి

రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నారాయణ

ఎల్ఐసి ఏజెంట్ల సంఘ నూతన భవనం ప్రారంభం

కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజయ్య




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ ఎల్ఐసి ఏజెంట్లను ప్రతి ఒక్క ఏజెంటు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజయ్య పేర్కొన్నారు.నిర్మల్ పట్టణంలోని మంజులపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సంఘ భవనాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోళ్ల మురళీధర్ రెడ్డి,ఆల్ ఇండియా క్లియ అధ్యక్షుడు విట్టల్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం బ్రాంచ్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రెండవసారి కూడా ఏకగ్రీవంగా నారాయణ, భాస్కర్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ,క్యాషియర్‌గా వినోద్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లోనే నిర్మల్ బ్రాంచ్ ఏజెంట్లు ఐక్యంగా ఉండి ఒక సొంత భవనాన్ని నిర్మిచుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఏజెంట్ సమస్యలపై ఎప్పటికప్పుడు తాము డివిజన్ సెంట్రల్ నాయకులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.అనంతరం ఏజెండ్ల సంఘ భవనం దాతలను శాలువా కప్పి సన్మానించారు.అంతేకాకుండా డివిజన్లోని అన్ని బ్రాంచుల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను కూడా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నారాయణతో పాటు ప్రధాన కార్యదర్శి భాస్కర్ ను డివిజన్ నాయకులతోపాటు నిర్మల్ బ్రాంచ్ నాయకులు కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైంసా నాయకులు ధర్మపురి,ఖానాపూర్ నాయకులు లింగన్న,నిర్మల్ నాయకులు రామారావు,రమేష్,శ్రీనివాస్,జహీర్,గంగాధర్,రాజమోహన్ రెడ్డి,వసంత్ రెడ్డి తోపాటు వికాస్ అధికారులు,కరీంనగర్ డివిజన్లోని అన్ని బ్రాంచ్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు సరస్వతి కాలువలో పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/సోన్ :** సరస్వతి కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన సంఘటన న్యూ వెల్మల్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మృతుడు బొడ్డు సుధాకర్(37) వరుసకు అన్న అయినా బొడ్డు పెద్ద లస్మన్నతో చేసులోకి వెళ్ళాడు సరస్వతి కెనాల్ లో అమర్చిన మోటర్ నుండి నీళ్లు వస్తలేవని దానికి తట్టుకున్న చెత్తాచెదారాన్ని తీసి వేసే క్రమంలో సపుధాకర్ కాలుజారి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. సోస్టు మార్టం నిమిత్తం నిర్మల్ లోని ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :**వ్యయసాయమే జీవనోపాధిగా ఉన్నట్టి రైతు కుటుంబంలో రైతు మరణించినట్లు అయితే అతడు/ఆమె కుటుంబ సభ్యులు తమ దైనందిన అవసరాలకు ఆర్థిక సమస్యల్లో చిక్కు కొని పోకుండా ఆర్థిక సుస్థిరతను కలిపించుట కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంకంగా రైతు భీమా పథకాన్ని అమలు చేస్తుందన్నారు . దీనిలో రైతుల తరపున ప్రీమియం రుసుము ప్రభుత్వమే ఎల్ఐసి కి చెల్లిస్తుంది. ఏదైన కారణంలో రైతు భీమలో నమోదు చేసుకున్న రైతు మరనించినట్లియితే ప్రభుత్వం ఎస్ఐసి వారి ద్వార రూ. 5లక్షల రూపాయల నామనీ కి అందించడం జరుగుతుందని వ్యవసాయాధికారులు తెలిపారు. 2018 నుండి ఇప్పటి వరకు సంగారెడ్డి జిల్లాలో రైతు భీమ నమోదు చేసుకొని మరణించిన 9920 రైతు కుటుంబాలకు మొత్తం రూపాయలు 496 కోట్లు ఒక్కో రైతు కుటుంబానికి రూ.5లక్షల చొప్పున చెల్లించడం జరిగిందన్నారు. కొత్తగా పట్టా పాస్ బుక్‌లు వచ్చిన 19224 రైతులు ,ఇప్పటి వరకు రైతు భీమా చేసుకొని వారిలో 1859 సంవత్సరల వయస్సు గల రైతులు పథకానికి దరఖాస్తు కోగలరు. అ సంవత్సరం రైతు భీమా (2025) పథకానికి 05.06.2025 నాటికి భూ భారతి పోర్టల్లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారు పాస్ బుక్ ఉన్న , 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ( పుట్టిన తేదీ 14.08.1966 నుండి 14.08.2007 వరకు రెండు తేదీలు కలుపుకొని ఉన్న రైతులు మాత్రమే అర్హులు . రైతులు స్వయంగా వచ్చి తమ క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అదికారిణి కలిసి 1 రైతు భీమా దరఖాస్తు ఫారం, 2 పట్ట పాస్ బుక్ జిరాక్స్, 3, రైతు ఆదార్ కార్డు, జిరాక్స్, 4 నామని ఆదార్ కార్డు జిరాక్స్ ఇచ్చి తేది 13.08.2025 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. రైతుకి బదులు గా వేరే ఎవరు దరఖాస్తు ఇచ్చిన తీసుకోబడదని తెలిపారు.

## ఏడుపాయలలో భక్తుల సందడి



**ప్రజాపక్షం/పాపన్నపేట:**పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వేసవి సెలవులు, ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పుణ్యక్షేత్రం కిటకిటలాడింది.

సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, బ్రహ్మచారి, ప్రతాపరెడ్డి, బత్తిని రాజు, వారణాచారి, నర్సింలు, నరేష్, యాదగిరి తదితరులు తగిన ఏర్పాట్లు చేశారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.



## బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో ఆదివారం ఆదివాసి గిరిజన విద్యార్థి నాయకుడు సోమేశ్ ఆధ్వర్యంలో పీచర, గుత్పల, రోల్ మామడ, పిప్పిరి, మంగళమోట్టా ఎల్లమ్మగూడ, గోధుమల్ల, దన్నూర్,గ్రామాల నుండి నియోజకవర్గంలోని యువ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ ఉద్యమ పార్టీలో సంక్షేమ ఫలాలు అందించినంత ఇతర పార్టీలో లభించడం లేదు కాబట్టి ఉద్యమ పార్టీలో ఉండి ప్రజలకు నియోజకవర్గానికి ఇంకా ఎక్కువ సేవ చేసిన భాగ్యం కలుగుతుందని పార్టీలో చేరామని తెలిపారు.వారికి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి నియోజకవర్గ అభివృద్ధిలో పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాథోడ్ సాజన్,ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కో– ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ యువ నాయకులు జనం మెచ్చిన వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి కార్పోరేటర్ తొంట అంజయ్య ,సర్కిల్ , డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మహిళ సంఘాల నాయకులు కాలనీ సోసైటీ సభ్యులు బిఆర్ఎస్ యువ నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతి నగర్ డివిజన్ ఆదర్శ్ రెడ్డి దంపతుల ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతోపాటు అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్ ,సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్, యాదవ్, డివిజన్ అద్యక్షులు మహిళ అద్యక్షులు డైరెక్టర్లు తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.




## నందిపేట్ సాంకేతిక కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో సోమవారం 10 గంటలకు డిప్లమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ రాజ్ కుమార్ తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన వారు అర్హులని, ఒరిజినల్ టి.సి. ఆధార్ జిరాక్సు, మూడు ఫోటోలు, రూ. 6180 ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి


**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయాగ్రామాల రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భూమి కొత్తగా పట్టా చేసుకున్న పట్టాదారు రైతులకు జూన్ 5 వరకు పాస్‌బుక్ వచ్చిన వారికి అలాగే ఇంత వరకు రైతు బీమా చేసుకొని వారు రైతు బీమా చేసుకోవాలని ఆయన అన్నారు. అందుకు కావాల్సిన పత్రాలు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్ కాఫీ, రైతు ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్, జత చేసి దరఖాస్తు చేయాలని అన్నారు. 14 ఆగస్టు 1966 నుంచి 14ఆగస్టు 2007 మధ్య పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమాకు అర్హులని అన్నారు. ఆధార్ కార్డునులో 18సంవత్సరాల నుంచి 59సంవత్సరాలు వయస్సు రైతులు మాత్రమే రైతు బీమాచేసుకోవాలని తెలిపారు.

**నందిపేట్ :** కొత్త పట్టెదారు రైతులు జూన్ 5 వరకు పాసు పుస్తకం వచ్చిన రైతులు ఈ నెల 13 లోగా రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నభవాని తెలిపారు. రైతులు దరఖాస్తు ఫారం, రైతు పట్టా పాసుపుస్తకం, రైతు ఆధార్ కార్డు జిరాక్సు, నామిని ఆధార్, 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు ఉన్న రైతులు మాత్రమే బీమా చేయించుకోవాలని సూచించారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**ప్రజాపక్షం / నందిపేట్ :** ఈనెల 11న సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో పాఠశాలలో, కళాశాలలో, అంగన్‌వాడి కేంద్రాల్లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలకు అల్బెండా జోల్ మాత్రలు వేయనున్నట్టు డాక్టర్ ప్రవీణ్ తెలిపారు.

## డబుల్ లైన్ బిటి రోడ్డుకు రూ. 6.93 కోట్లు మంజూరు




**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ నుండి జన్నేపల్లి వరకు తారు రోడ్డు విస్తరణకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేస్ రెడ్డి కృషి ఫలితంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ. 6.93 కోట్లు మంజూరుచేశారని అధికారులు తెలిపారు. అలాగే అయిలాపూర్ నుండి రైతు పారం వెళ్ళే రోడ్డు లో బ్రిడ్జి మరమ్మతు కోసం కొత్త వంతెన నిర్మాణానికి రూ. 1.60 కోట్లు మంత్రి మంజూరు చేశారు. తొందరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్టు అధికారులు తెలిపారు.


# 19న ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ సదస్సు

### ప్రసంగిస్తున్న ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ




**ప్రజాపక్షం /మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో వి హెచ్ పి ఎస్ , ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఆదివారం మండలంలోని స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు , జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ, పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రూ: 6వేలు, ఇతర చేయూత పింఛన్దారులకు రూ: 4వేలు, పెన్షన్లు పెంచాలని మరియు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డోర్నకల్ నియోజకవర్గ సదస్సు మరిపెడ బంగ్లా లో ఆగస్టు 19న జరుగు నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు. ఈ నియోజకవర్గ సదస్సుకు మందకృష్ణ మాదిగ రానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని. పెన్షన్లు పెంచుతామని చెప్పి 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పెన్షన్లు పెంచలేదు, పెన్షన్లు పెంచాలని ఇప్పటికీ ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రభుత్వాన్ని నిలదీయడం లేదు, వికలాంగులు మరియు వృద్ధులు వితంతులు వంటరి మహిళల పక్షాన కనీసం ఇటు ప్రభుత్వానికి అటు ప్రతిపక్ష పార్టీలకు చిత్తశుద్ధి లేదని తేలిపోయిందని గుర్తు చేశారు.మందకృష్ణ మాదిగ పింఛన్లు పెంపే లక్ష్యంగా గత నెల నుండి రాష్ట్రంలో అన్ని జిల్లాల సదస్సులు, నియోజకవర్గ సదస్సులు నిర్వహించుకుంటూ, సెప్టెంబరు 3న కాంగ్రెస్ ప్రభుత్వం పై తాడోపేడో తేల్చుకోవడం కోసం చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన లక్షలాది మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిపెడ బంగ్లా లో జరిగే నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని గ్రామ గ్రామాన పెన్షన్ దారులను చైతన్యం చేసి అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, విహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలగోల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మోహన్, నాయకులు బంక సుధాకర్, ఎంఎస్‌పి సీనియర్ జిల్లా నాయకులు జనక స్వామి,హన్మకొండ రంగన్న, సీతం వెంకన్న ,బాషిపొంగు రవి కాంత్, గుగ్గిళ్ళ నవీన్,బాషిపొంగు సునీల్ ,మదరపు రవీందర్,పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ మండలానికి చెందిన పెండ్యాల తేజస్వీని సతీష్‌ల వివాహం నర్సంపేట పట్టణంలో సత్యం ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరుగగా ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖానాపురం మండలాధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మాజీ మండలాధ్యక్షుడు వేములపల్లి వెంకట ప్రసాద్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా శాఖమూరి ముఖేష్ చౌదరి, మాజీ వార్డు మెంబర్ కందుల సాంబయ్య, కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు పల్నాటి శ్రీనివాస్, దేవినేని వేణుగోపాలరావు, తదితరులు ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఆదివారం రాయపర్తిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండి ఉస్మాన్ ఖాన్, కార్యదర్శిగా రావుల భాస్కర్‌రావు, అసోసియేట్ ప్రెసిడెంగ్‌గా బిల్లా విజయలక్ష్మి , ఉపాధ్యక్షుడిగా ఆకుల నరేందర్‌రావు, పెదగోని ప్రేమనీల, కోశాధికారిగా ఎండి రహీంఖాన్, జాయింట్ సెక్రటరీగా పబ్బోజు సోమలక్ష్మి , ఎనగందుల భాగ్యమ్మ, పబ్లిసిటీ సెక్రటరీగా అబ్బోజు రామ్మోహనచారి, సలహాదారులుగా ఉప్పు రామ్మూర్తి, కాంచనపల్లి వనజారాణిలను ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం డీఏలు వెంటనే విడుదల చేయాలన్నారు. పీఆర్సీ కమిటీ వేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీపాద సోమయ్య,ఎల్లయ్యతదితరులుపాల్గొన్నారు.

## మెడికల్ అడ్మిషన్లలో స్థానికత కోసం జిఒ 33ని అమలు చేయాలి

### హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద తల్లిదండ్రులు ధర్నా



**ప్రజాపక్షం / హనుమకొండ టౌన్ :** మెడికల్ అడ్మిషన్‌లో స్థానికత కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 33ని తప్పకుండా అమలు చేయాలని కోరుతూ ఆదివారం హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద తల్లిదండ్రులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మెడికల్ అడ్మిషన్లు గతంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు ఉన్న ఏడు సంవత్సరాల్లో ఏవైనా నాలుగు సంవత్సరాలు తెలంగాణను చదివిన వారికి లోకల్‌గా పరిగణించేవారని,దీనివల్ల ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో చదవకపోయినా 6,7,8, 9 తరగతులు చదివినట్లు తప్పుడు స్టడీ సర్టిఫికెట్లు పెట్టి తెలంగాణలో మెడికల్ అడ్మిషన్ తీసుకుంటున్నారని,ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. దీనివల్ల తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని జీవో నెంబర్ 33ని తీసుకురావడం జరిగిందని, కానీ గతంలో 2024 25 అడ్మిషన్స్ సమయంలో కొంతమంది కోర్టుకు వెళ్లడం వల్ల హైకోర్టు, సుప్రీంకోర్టు లలో జీవో నెంబర్ 33 గురించి వాదనలు జరిగి చివరి దశలో అడ్మిషన్ ప్రక్రియ ఆలస్యం అవుతున్న కారణంతో జీవో నెంబర్ 30 ప్రకారం 130 తెలంగాణ అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొని ఏ కేటగిరిలో ఎంబిబిఎస్ సీట్లు పొందారని, బి కేటగిరి లో బిడిఎస్ లో జాయిన్ అయ్యారని తెలిపారు. దాదాపు 120 పైగా తెలంగాణ మెడికల్ సీట్లో తెలంగాణ స్థానికేతరులు పొందారని, సీట్లు పొందిన వారిలో ఒక్క తరగతి కూడా తెలంగాణలో చదవని వారు ఇతర రాష్ట్రాలలో దేశంలో చదివిన వారు కూడా ఉన్నారని, తెలంగాణ విద్యార్థులకు అన్యాయం 2025 26 మెడికల్ అడ్మిషన్లలో జీవో నెంబర్ 33 తప్పకుండా అమలు చేయాలని తెలంగాణ నుండి నెట్ ఎగ్జామ్ రాసిన తల్లిదండ్రులుగా భావిస్తున్నామని, కానీ ప్రస్తుతం మళ్లీ హైకోర్టు సుప్రీంకోర్టులో ఈ అంశం కొనసాగుతుందని,తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం జీవో నెంబర్ 33 ని తీసుకొచ్చారు కాబట్టి తెలంగాణ విద్యార్థుల ప్రయోజనం కోసం శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జీవో నెంబర్ 33 అమలయ్యేలా చూడాలని, తెలంగాణ విద్యార్థులు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో వెలగని సెంట్రల్ లైటింగ్

### బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

**ప్రజాపక్షం/ములుగు:** ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన రైతన్నల పార్టీ అంటేనే కాంగ్రెస్ పార్టీ అని చెప్పే నేతలు కనీసం గ్రామాలలో విద్యుత్ వెలుగులు ఇవ్వలేకపోతున్నారని పస్రా గ్రామంలో సెంట్రల్ లైటింగ్ గత 20 రోజుల నుండి ఆగిపోవడంతో రాత్రి వేళ గ్రామంలో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తెలిపారు. ఆదివారం మీడియాతో జంపన్న మాట్లాడుతూ మంత్రి సీతక్క నిత్యం ఇదే రహదారిలో ప్రయాణిస్తున్నప్పటికి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. కనీసం ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని, ఇది క్షమించరాని నిర్లక్ష్యమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై చీకటి కారణంగా ప్రమాదాలు, దొంగతనాల భయం పెరిగిందని జంపన్న తెలిపారు. వెంటనే సెంట్రల్ లైటింగ్ పునరుద్ధరించాలని, లేకపోతే ప్రజలతో కలిసి రోడ్డెకుతామని, ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కళ్లు మూసుకొనే అధికారులపై సైతం ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

## వాహనాల వేగాన్ని నియంత్రించాలి

### సామాజిక కార్యకర్త మామిడిపెల్లి రమేష్



**ప్రజాపక్షం/ములుగు:** వాహనాల అతివేగాన్ని నియంత్రించాలని సామాజిక కారక్యకర్త మామిడిపెల్లి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. మల్లంపల్లిలోని కెనాల్ బ్రిడ్జి కుంగిపోవడంతో ఇసుక లారీలను జంగాలపల్లి నుండి వెంకటాపూర్ వైపు మళ్ళిస్తుండడంతో వాహనాల రద్దీ ఎక్కువగా పెరిగిందని, దానికి తోడు లారీలు అధిక లోడుతో అతివేగంగా వస్తున్నాయని రమేష్ అన్నారు. లా రీలు అధిక లోడుతో వస్తుండడంతో రోడ్లు గుంత లు పడుతున్నాయని, దానికి తోడు లారీలు అతివేగంగా వస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకా శం ఉందని అన్నారు. ఇలాంటి తరుణంలో వాహనాల వేగాన్ని నియంత్రించాలని రమేష్ కోరారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** సర్వేంద్రియానం.. నయనం ప్రధానమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు గ్రామపంచాయతీలో వాసవీ ఐ కేర్, ఎక్స్ సర్వీస్ మెన్ గుర్రం ప్రభాకర్ వారి సౌజన్యంతో ఆత్మకూరు దేశాయ్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందచేసి అవసరమైన కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆత్మకూరు గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించుటకు విచ్చేసిన వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి కంటి చూపు కావున గ్రామస్థులందరూ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుర్రం ప్రభాకర్ మాట్లాడుతూ.. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు. వాసన్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగబండి ప్రసాద్, బాదం వెంకేశ్వర్లు, తాళ్ల చంద్రయ్య, గుర్రం ఆనందం, బుచ్చిరెడ్డి, టింగిలికారి సత్యనారాయణ, వాసన్ అనిశెట్టి చేతన్‌కుమార్ పాల్గొన్నారు.

## పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ తొర్రూరు :** పారామెడికల్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని గణేష్ డయాగ్నస్టిక్ సెంటర్ వద్ద జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పి.వీరయ్య పాల్గొని ల్యాబ్ టెక్నీషియన్‌ల సమస్యలపై మాట్లాడారు. తొర్రూరు ప్రాంతంలో ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులు, టెక్నీషియన్లు అందరు ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బైరి సందీప్, ఉపాధ్యక్షుడిగా కోట గణేశ్, జనరల్ సెక్రటరీగా పెద్ది అనిల్, జాయింట్ సెక్రటరిగా ముక్కెర ప్రశాంత్, అడ్వైజర్‌గా చాపల రాజేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అర్జున్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ నాయకపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.